# సేవా బావమే లక్ష్యంగా...జమియత్ ఉలమా ది 100 ఏళ్ల చరిత్ర

**-రంజాన్ కానుకగా 800 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ**

**-కమిటీ అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం**

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



నిత్యావసరసరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల జమియత్ ఉలమా ఏ హింద్ కమిటీ ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని కులమతాలకు అతీతంగా 800 నిరు పేద కుటుంబాలకు ఉచితంగా శుక్రవారం రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రంజాన్ సందర్భంగా గోరంట్ల జమియత్ ఉలమా ఏ హింద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంస్థ 100 సంవత్సరాల పైన చరిత్ర కలిగినదని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా గోరంట్ల జమియత్ ఉలమా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసంలో కులమతాలకు అతీతంగా 800 నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఇందులో 5 కిలోల సన్న బియ్యం, 1 లీటర్ నూనె ప్యాకెట్, 1 కిలో గోధుమపిండి, 1 కిలో చక్కెర, 1 కిలో సేమియాలు, 1/2 కిలో కంది పప్పు, మసాలా దినుసుల ప్యాకెట్లు పంపిణీచేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగకు కావాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన జమియత్ ఉలమా గోరంట్ల కమిటీ మన గోరంట్లలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం సంతోషంగా వుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జమియత్ ఉలమా కమిటీ అధ్యక్షులు మౌలానా షఫివుల్లా, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా, సెక్రటరీ రియాజ్, జాయింట్ సెక్రటరీ ముక్తియార్, ట్రెజరర్ మునాఫ్, మౌలానా ముజీబ్ రహ్మాన్, మౌలానా ముజీబుల్లా, హాఫిజ్ జావీద్, మౌలానా షాకీర్, మౌలానా ఖుద్రతుల్లా, మౌలానా షర్ఫుద్దీన్, కలీముల్లా, హారున్, ఆరిఫ్, ఇనాయతుల్లా, నబీసాబ్, సైఫుల్లా, ఇసాక్, ముస్తఫా, సల్మాన్, ఖాలిద్, కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య...సరస్వతీ పూజ

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



పూజా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు

మండలంలోని కోరేవాండ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయులు నంధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై సరస్వతీమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విక్రమ్, మాధవిలత, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**-ఈ నెల 16 నుంచి 10 పరీక్షలు ప్రారంభం..ఉదయం 8.30 కే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరాలి**

**-పలు సెంటర్లను పరిశీలించిన విద్యాశాఖ అధికారి గోపాల్**

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

ఈ నెల 16 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గోపాల్, జాన్‌రెడ్డప్పలు పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి ఏర్పాటుపై ఆరా తీశారు. ఇందులో భాగంగా పరీక్ష కేంద్రాల్లో నీటి వసతి, ఫర్నీచర్, ఫ్యాన్లు, లైట్లు, బాత్రూమ్స్ వంటి సౌకర్యాలపై ఆరా తీస్తూ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా 48 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్, ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్, శ్రీచైతన్య ప్రైవేట్ స్కూల్, వివేకానంద పాఠశాలలో 986 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయా పాఠశాలల ప్రాంతంలో 144 సెక్షన్ అమలవుతుందని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఎంఈఓలు గోపాల్, జాన్‌రెడ్డప్పలు తెలిపారు.

# కన్నులపండువగా... విద్యార్థుల మధ్య సరస్వతీ పూజ

**-గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ**

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



ఆడిటోరియంలో ఓంకారం మధ్య విద్యార్థులు

పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతీ పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతీ దేవాలయంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల విజయం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం పాఠశాల ఆడిటోరియంలో అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓంకారం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వర్‌ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు, మిడ్ డే మీల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 150 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త



అక్రమ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

మండలంలోని కరిడికొండ, ఎంగిలిబండ గ్రామాల నడుమ అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. అందిన సమాచారం మేరకు సఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనపరచు కున్నారు. ఈ సంఘటనలో నిందితులు రామచంద్ర, శంకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి స్వాధీన పరుచుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త



విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వి జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులపై ఉన్న మమకారంతో అమెరికాలో స్థిరపడిన ఓ శిష్యుడు పంపిన నిధులతో పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తామన్నారు. ఎంజెపి గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులుగా చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యాభివృద్ధికి తాను విశేష కృషి చేశానన్నారు. ప్రస్తుతం మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గౌరవాధ్యక్షులుగా జిల్లావ్యాప్తంగా ఉన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో విద్యాభివృద్ధిలో భాగంగా వందలాది మంది విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం వి జెడ్‌పి, ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలలోని 250 మంది పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందర్రాజు, మానవ పరిరక్షణ సంస్థ డివిజనల్ ట్రైలర్ గొల్లపల్లి నాగేంద్ర, కిష్టప్ప, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన, ముస్తఫా, రామాంజనేయులు, పూర్వ విద్యార్థి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో పంటల నమోదును పరిశీలించిన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, మార్చి13 ప్రభాతవార్త



రాగి పంటను పరిశీలిస్తున్న తహశీల్దార్

మండల పరిధిలోని లేపాక్షి గ్రామ పరిధిలో సాగవుతున్న వివిధ పంటల నమోదు ప్రక్రియను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న "సూపర్ చెక్" కార్యక్రమంలో భాగంగా పలు సర్వే నెంబర్లలో సాగవుతున్న పంటలను ఆమె స్వయంగా పరిశీలించారు. సర్వే నంబర్ 457-2సి, 458 -3లో రైతులు సరస్వతమ్మ, మనోహర్‌రెడ్డి ఒక ఎకరంలో సాగు చేస్తున్న రాగి పంటను పరిశీలించారు. అదేవిధంగా సర్వే నెంబర్ 281-1లో రైతు వై.వి.చంద్రశేఖర్ సాగు చేస్తున్న రాగిపంటను (0.74 ఎకరం) పరిశీలించారు. అదేవిధంగా సర్వే నెంబర్ 366-5లో రైతు ఎం.వెంకటేష్ సాగు చేస్తున్న ప్రొద్దుతిరుగుడు (0.90 ఎకరం) పంటను కూడా ఆమె సందర్శించి పంట నమోదు వివరాలను ధృవీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే ఇన్‌ఫుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి పథకాలు అందాలంటే ఈక్రాప్ నమోదు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా ఉండేలా సిబ్బంది పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ మరియు వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓలు

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

లేపాక్షి మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను ఎంఈఓలు నాగరాజు, కుళ్లాయప్పలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల్లో బెంచిలు, త్రాగునీరు, బాత్రూం సౌకర్యం విద్యార్థులకు కల్పించడం జరిగిందన్నారు. స్థానిక ఓరియంటల్ పాఠశాలలో 263 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు, ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలలో రెండు సెంటర్లు ఉన్నాయని రెండు సెంటర్లకు గాను 362 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నాయనపల్లి క్రాస్ వద్ద ఉన్న పాఠశాలలో 158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. మొత్తం మండల వ్యాప్తంగా 783 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ నాగరాజు పేర్కొన్నారు. విద్యార్థులందరూ అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎంఈఓ సూచించారు.

# శ్రీ సత్య సాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో అంతర్ముఖ" ఆనంద ఆరోగ్య యోగా శిబిరం

కళ్యాణదుర్గం, మార్చి 13 ప్రభాతవార్త:



శ్రీ సత్య సాయి ధ్యానమండలి గురూజీ బిక్షమయ్య

శ్రీ సత్య సాయి ధ్యాన మండలి, విజయవాడ ఆధ్వర్యంలో "అంతర్ముఖ - ఆనంద ఆరోగ్య యోగా శిబిరం: సద్గురువుతో ఒకరోజు "సజ్జన సాంగత్యం" కార్యక్రమాన్ని ఈ నెల 15న కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించ నున్నారు. స్థానిక శ్రీ సాయి సుబ్రహ్మణ్యే శ్వర స్వామి కళ్యాణ మండపంలో ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ యోగా శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుత కాలంలో మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధిస్తూ అంతరిక్షాన్ని చేరుకున్నప్పటికీ, అంతరంగ శుద్ధి మరియు ఆధ్యాత్మిక వికాసంపై తగిన శ్రద్ధ చూపడం లేదని బిక్షమయ్య గురూజీ పేర్కొన్నారు. దీనివల్ల అనేక మంది మానసిక, శారీరక సమస్యలను ఎదుర్కొంటూ సరైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఋషులు సూచించిన ఆధ్యాత్మిక మార్గం, యోగా సాధన ద్వారా మనసుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం లభిస్తాయని ఆయన వివరించారు. ఈ యోగా శిబిరంలో పాల్గొని ఆధ్యాత్మిక సాధన ద్వారా జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని భక్తులు, ప్రజలకు నిర్వాహకులు పిలుపు నిచ్చారు. అలాగే అద్వైత మంత్రం ద్వారా సమాధి ధ్యానం ద్వారా ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ఒకరోజు శిబిరానికి రూపకల్పన చేశామని తెలిపారు. కళ్యాణదుర్గంలో నిర్వహించిన శిబిరానికి హాజరైన వారు మహానందిలో నిర్వహించబోయే సంపూర్ణ ఆరోగ్య యోగ శిబిరానికి హాజరయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని ఆరోగ్యాభిలాషులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డీలర్లతో తహశీల్దారు సమావేశం

**పరీక్షా కేంద్రం,వసతి గృహం తనిఖీ**

గుడిబండ మార్చి 13 ప్రభాతవార్త

మండల తహశీల్దారు శ్రీధర్ మండలంలోని రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా, సమయానికి పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని తెలిపారు. అనం తరం తహశీల్దారు శ్రీధర్ మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షల నిర్వహణపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి బాలుర వసతి గృహాన్ని కూడా సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, నివాస సదుపాయాలపై ఆరా తీసి, పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 13, ప్రభాతవార్త



స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి ఆదే శాల మేరకు శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠ శాలలో స్పోర్ట్స్ డే వేడుక లను అట్టహాసంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ప్రాముఖ్యం అని చెప్పారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, మరియు క్రమశిక్షణ సామాజిక బంధాలను పెంపొందించడం తోపాటు మానసిక ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆటలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ఇలాంటి వేడుకల్లో పాల్గొనడానికి అవకాశం ఇచ్చిన శ్రీ చైతన్య యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్, డీన్ తిప్పా రెడ్డి , ప్రైమరీ ఇంచార్జ్ లీలావతి , ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ హేమలత , పిఈటిలు అశోక్, హరి , ఎకౌంటు రాజు, రికార్డు అసిస్టెంట్ గోవిందరాజులు, డాన్స్ మాస్టర్ రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# హోటళ్లు, రెస్టారెంట్లపై రెవిన్యూ అధికారుల దాడులు...!

**రెవెన్యూ అధికారులతో గొడవకు దిగిన హోటల్ నిర్వాహకులు...!**

**॥ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం, కేసునమోదు...!**

ధర్మవరం,మార్చి13,ప్రభాతావార్త



గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు

పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లపై శుక్రవారం రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించా రు. ఆర్డీఓ రామసుబ్బయ్య, తహశీల్దార్ సురేశ్ బాబు ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర అం గళ్లపై దాడులు చేసి 11 సిలిండర్లనుస్వాధీనం చేసుకున్న ట్లు తహశీల్దార్ తెలి పారు. ఈ సందర్భంలోనే పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్ వద్ద హోటల్ నివాకుడు రెవెన్యూ అధికారులతో తనిఖీలు చేయవద్దంటూ గొడవకు దిగాడు. సిలిండర్ల సప్లై సరిగాఇస్తే తాము ఎందుకు ఇటువంటి సిలిండర్లు వాడతామని రెవెన్యూ అధికారులతో వాదనకు దిగడమే కాకుండా తన హోటల్లో తనిఖీలు నిర్వహించవద్దని అడ్డుకున్నాడు. దీంతో రెవిన్యూ అధికారులు పోలీసులకు ఫోన్ చేసి హోటల్ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హోటల్ నిర్వాహకుడిని మందలించి పంపినట్లు తెలిపారు. ఈ తనిఖీల గురించి తహశీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ... గ్యాస్ సరఫరాలో ఎక్కడా కొరత లేకుండా చూసుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వ హాస్టల్లలో సమస్య రాకూడదన్నారు. వినియోగదారులకు బుకింగ్ చేసుకునే సమయం పెంచారని 25 రోజులకు ఒకసారి మాత్రమే కొత్త సిలిండర్ కోసం బుకింగ్ చేసుకుని సౌకర్యం ఉందన్నారు. హోటల్స్, ఇతర రెస్టారెంట్లకు డొమెస్టిక్ సిలిండర్లను సరఫరా చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరతను సృష్టించిబ్లాక్ మార్కెట్ కు విక్రయించాలని చూస్తే నిత్యావసర సరుకుల చట్టం 1955 ప్రకారం చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు.

# 15వ రోజుకు చేరిన దీక్షలు

ధర్మవరంటౌన్ , మార్చి 13 ప్రభాతవార్త

హిందూ సనాతన బోర్డు ఏర్పాటుచేయాలని హిందూ సమ్మేళన కమిటి ఉపాధ్యక్షుడు వివేక్ కుళ్లాయప్పయదవ్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంఎదుట చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 15వ రోజుకు చేరింది. ఈ దీక్షకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ ప్రసిడెంట్ ఏ.చలపతి,ఉపాధ్యక్షులు చిన్నప్ప, సుదాకర్, కొండయ్య, శ్రీరాములు, రామదాసు, వెంకటస్వామి. రజక అభివృద్ధిసంఘంనాయకులు సాయిరాం, వెంకటరమణ, ముత్యాలప్పలు, ధర్మవరం భారసోసియేషన్ లాయర్ లు రామకృష్ణారెడ్డి, అంజన్ రెడ్డి,కృష్ణమోహన్,బిల్లే రవి, వెంకటేశ్వర్లు,అశోక్కుమార్,రామాంజనేయులు, రామానాయుడు,బాబు, వెంకటస్వామి,భాస్కర్ మద్దతు ప్రకటించారు.

# కార్పొరేట్ సంస్థ, ఆప్టికల్స్ షాపుల నిర్వాహకుల మధ్య గొడవ...!

**వాదోపవాదనలు పెరిగి స్టేషన్ కు చేరిన ఇరువర్గాల పంచాయతీ...!**

ధర్మవరం,మార్చి13,ప్రభాతవార్త



వాదనకు దిగిన ఇరు వర్గాలు

ధర్మవరం ప్రాంతంలో కంటి వైద్య సేవలు, కంటి అద్దాల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఓ బహుళ సంస్థ ధర్మవరం పట్టణంలో శుక్రవారం పనులు నిర్వహిస్తుండగా ధర్మవరం పట్టణంలో కంటి అద్దాల విక్రయ కేంద్రాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు వారి యూనియన్ సభ్యులు ఆ బహుళ సంస్థ పనులు నిర్వహిస్తున్న భవనంలోకి వెళ్లి తమ ఉపాధికి ఇబ్బంది ఏర్పడుతుందని బహుళ సంస్థ ప్రతినిధులు నిర్వహిస్తున్న పనులు నిలిపివేయాలని వాదనకు దిగారు. కంటి అద్దాల బహుళ సంస్థ ప్రతినిధులు తాము ప్రజలకు సేవలు అందించేందుకు ఇక్కడ కంపెనీ బ్రాంచ్ ఏర్పాటు చేస్తే మీకు వచ్చే ఇబ్బందులు ఏమీ ఉండవని ప్రజలకు నాణ్యమైన వైద్యం తో పాటు నాణ్యమైన కంటి అద్దాలు కూడా విక్రయించడం జరుగుతుందని, అంతేకాకుండా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. అయితే ఇరు వర్గాల మధ్య వాదోపవాదనలు జరిగి తిట్టుకునే వరకు వివాదం వెళ్ళింది. వ్యాపారం చేసుకునేందుకు ఎటువంటి అనుమతులు కావాలో అన్ని ఏర్పాటు చేసుకున్న తర్వాత కంటి అద్దాల విక్రయ సంస్థ ఈ ప్రాంతంలో వైద్య సేవలు కంటి అద్దాల విక్రయాలు నిర్వహిస్తుందని వారు కరాకండిగా ధర్మవరం కంటి అద్దాల షాపుల నిర్వాహకులకు తెలిపారు. తమ ఉపాధికి భంగం కలుగుతుందని తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆ సంస్థ ఇక్కడ బ్రాంచ్ ఏర్పాటు చేయకూడదని తమ ఉపాధికి ఇబ్బంది కలిగితే తాము వెనక్కి తగ్గమని కంటి అద్దాల విక్రయ కేంద్రాల నిర్వాహకులు మొండిగా వాదనకు దిగారు. చివరకు వీరు ఇరువురి పంచాయతీ పోలీసుల వద్దకు చేరింది. ఎవరి వైద్య సేవలు ప్రజలకు అందుతాయో... ఎవరు నాణ్యమైన వైద్యం అందిస్తారో... సమస్య సద్దుమనిగిన తర్వాత పట్టణ ప్రజలకు తేటతెల్లమవుతుంది.

# గ్యాస్ సిలిండర్ల పంపిణీపై తహశీల్దారు తనిఖీ

గుడిబండ మార్చి 13 ప్రభాతవార్త

మండల తహశీల్దారు శ్రీధర్ స్థానిక హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ విధానం, వినియోగదారులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు గ్యాస్ సిలిండర్లు సమయానికి, ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ సిబ్బందికి తహశీల్దారు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సిలిండర్ల పంపిణీలో ఆలస్యం లేకుండా, వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచాలని ఆయన తెలిపారు.

# కలెక్టరేట్ లో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 13, ప్రభాతవార్త



కవయిత్రి మొల్ల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెసి మౌర్య భరద్వాజ్

రామాయణాన్ని తెలుగులో సరళంగా, సుమధురంగా రచించిన కవయిత్రి మొల్ల జయంతి ఉత్సవా లను పుట్టపర్తి లోని కలెక్టరేట్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాన్య కుటుంబంలో పుట్టి, ఎటువంటి పాండిత్య ప్రకర్షలు లేకుండా కేవలం భక్తితో 'మొల్ల రామాయణం' రచించి ఆమె అజరామరమైన కీర్తిని గడించారని జేసీ కొనియాడారు. నాటి కాలంలోనే సాహితీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మొల్ల, నేటి మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె రచనలు తెలుగు భాషా సాహిత్యానికి అమూల్యమైన ఆభరణాలని, భావితరాలకు ఆమె జీవితం ఒక పాఠమని జేసీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారధి, ఎస్‌డిసి సూర్యనారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కుమ్మర సంఘం నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని అతులిత సాహితీ మూర్తి మొల్ల సేవలను స్మరించుకున్నారు.

# జాయింట్ కలెక్టర్ ని కలిసిన ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు

పుట్టపర్తి, మార్చి 13, ప్రభాతవార్త



జెసిని మర్యాదపురకుండా కలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమ జిల్లా పర్యటన లో భాగంగా పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఆయన జెసిని కలవడం జరిగిం ది. ఈ కార్యక్రమము లో శ్రీసత్యసాయిజిల్లా అధ్యక్షులు యస్.హెచ్.యం మైనుద్దీన్, జిల్లా సెక్రటరీ కళ్యాణచక్రవర్తి, జిల్లాఉపాధ్యక్షులు చక్రపాణి, మహబూబ్ భాషా, యశ్వంత్, సనత్ కుమార్ రెడ్డి, ప్రసాద్ ఇతర కలెక్టరేట్ సిబ్బంది, అనంతపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దివాకర్, సోమశేఖర్ లు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్

**3వ విడత పంపిణీ లో మెగాసెక్కు రైతులకు అందజేత ఆర్డీఓ ఆనంద్ కుమార్, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్**

పెనుకొండ మార్చి13 ప్రభాతవార్త



మెగా చెక్కును అందజేస్తున్న అధికారులు టిడిపి నాయకులు

రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా ప్రతిరైతు బ్యాంకు ఖాతాలో రూ. 6000 జమ చేయ డం జరుగుతుందని ఆర్డీవో ఆనంద్ కుమార్, ఉప్పర సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమ ణాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాం రాష్ట్రంలోని గువాహటి నందు ప్రారంభించి రూ.2000 జమచేస్తారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం లో ప్రారంభించి 4వేల రూపాయలు రైతుఖాతాలో జమచేస్తారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని మంత్రిసవిత ఆదేశాలమేరకు పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్య ములో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్(రైతన్న మీకోసం)20252026 వ మూడవ విడత పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర సగరఉప్పర కార్పొరేషన్‌ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమ ణ ,పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,టీడీపీ మండల కన్వీనర్లు, వెంకటేశులు, ఈశ్వర్ ప్రసాద్, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,ఇతర యన్.డి.ఏ కూటమి నాయకులు,అయిదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, అనకొండ తాసిల్దార్ స్వాతి, ఏవో చందన,రైతులు పాల్గొన్నారు .ఈసందర్భంగా రాష్ట్ర సగర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ"అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చిన ఖిసూపర్ సిక్స్‌ఖి హామీని నెరవేరుస్తూ, మన ప్రభుత్వం రైతు పక్షపాత నిర్ణయం తీసుకుంది. ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 అందించే క్రమంలో, ఈ ఏడాది చివరి విడతగా నేడు ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.6,000 ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.8985.41 కోట్లను (రాష్ట్ర వాటా రూ.6560.18 కోట్లు, కేంద్ర వాటా రూ.2425.23 కోట్లు) కేటాయించి రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు.

# కంబదూరు జడ్పీ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

కంబదూరు, మార్చి 13, ప్రభాతవార్త



విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేస్తున్న ఎస్ఐ లోకేష్, పాఠశాల సిబ్బంది

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజలను ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై లోకేష్ హాజరయ్యా రు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కలిసి సరస్వతిదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల కు పరీక్షలకు అవసరమైన పెన్నులు, ప్యాడ్లు వంటి పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్యంతో చదివితే మంచిఫలితాలు సాధించవచ్చని విద్యార్థుల కు సూచించారు. అనంతరం ఎస్సైను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ చంద్రకళ, ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవల్లి,ఉపాధ్యాయులు చిన్న మల్లప్ప , కాంతరాజు, గాయత్రి, ఎస్ టి ఓ వేణుగోపాల్, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# బిటి పల్లిలో తాగునీటి సమస్య పరిష్కారం

**గుడిబండ మార్చి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాళ్ళకెర గ్రామపంచాయతీ బిటి పల్లి బీసీ కాలనీలో గత మూడు నెలల నుంచి తాగునీటి సమస్య నెలకొంది ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చొరవతో మోటర్ పంపు సెట్ ,ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం ఎంపీడీఓ కేశవరెడ్డి డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజు నాయక్ చొరవ తీసుకొని మోటర్ పంప్ సెట్లను బిగించారు. పుష్కలంగా నీరు అందడంతో సర్పంచ్ రంగస్వామి, బీసీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ కు కృతజ్ఞతలు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 13-03-2026 PM 10:23 Page 1



## దేవాలయాన్ని సందర్శించిన అధికారుల బృందం

అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త



అధికారుల బృందం దృశ్యం

భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి గ్రామంలో వెలిసిన నొళంబ రాజుల కాలం నాటి హేంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా కార్మిక శాఖ అధికారుల బృందం శుక్రవారం దేవాలయంలో అభిషేకం విశేష కార్యక్రమాలను నిర్వహించి స్వామిని దర్శించుకున్నారు. కార్మిక శాఖ క్యూటీ కమిషనర్ లక్ష్మీనరసయ్య , అసిస్టెంట్ కమిషనర్లు, ఉమ్మడి జిల్లాలోని ఏడుమంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు స్వామి సేవలో పాల్గొని దర్శనాన్ని పొందారు. నోళంబుల కాలంనాటి శిల్పకళలను చూసి అబ్బురపడ్డారు. వీరితోపాటు నోలంబ వాడి గ్రంథ రచయిత మరియు చరిత్ర పరిశోధకులు సిద్దగిరిశ్రీనివాస్ హాజరై హేమావతి నోళంబుల చరిత్ర, సిద్దేశ్వరస్వామి. ఆలయసముదాయములోని దొడ్డేశ్వర,మల్లేశ్వర, విరూపాక్షేశ్వర ఆలయాల శిల్పకళను వివరించి, ఆలయ విశిష్టతను తెలియజేశారు. తరువాత మ్యూజియంను సందర్శించారు. సత్యసాయి జిల్లాలోని సహాయ కార్మిక శాఖ అధికారులు రమణా రెడ్డి, నరేష్ కుమార్, శేఖర్ బాబు లు పాల్గొన్నారు. ఇందులో పురావస్తుశాఖ మహేష్ తదితరు పాల్గొన్నారు.

## యువత ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలి...

మడకశిర టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య ఎన్ ఆర్ సదాశివరెడ్డి మడకశిర పట్టణం లో ఎస్ వై టి ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ అలాగే శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగించారు. ఆచార్య ఎన్ఆర్ సదాశివరెడ్డి ప్రసంగిస్తూ డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్ మరియు సైన్స్ విభాగాలలో అందిస్తున్న బోధన పరిశోధన అంశాలపై అలాగే వసతులు సౌకర్యాల గురించి విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ, అటల్ ఇంక్ బేసిన్ సెంటర్ గురించి, విద్యార్థుల సాధిస్తున్న విజయాల గురించి ఉన్నత విద్య ప్రయోజనాల గురించి విద్యార్థులకు చక్కగా అవగాహన కలిగించారు. విద్యార్థులు తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ: యువత నిరంతరం అధ్యయనం వైపు అడుగులు వేయాలని జీవితాన్ని చక్కగా దిద్దుకోవాలని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ .ఎ.ఎ. నాగేంద్ర , పరిశోధకం విద్యార్థి ఎం నాగరాజు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నత విద్యపై జరిగిన అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నేడు జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరంటౌన్ , మార్చి 13 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీపట్టణ అధ్యక్షులు అడ్డగిరి శ్యాంకుమార్, నాయకులు బెస్తశ్రీనివాసులు, సరితాలబాషా, నాగసుధాకర్ రెడ్డి, డిష్ రాజు, కోటికి రామాంజనేయులు, జయరాంరెడ్డి , ప్యాదిండి వెంకటేష్, ప్రతాప్‌లు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.... ఉదయం 830గంటలకు పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సాయిబాబా సర్కిల్, కదిరిగేటు, తేరుబజారు, ఎన్టీఆర్ సర్కిల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించిఅక్కడే పార్టీజెండా ఆవిష్కరించడం కేక్ కట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## సర్వ విఘ్నాలు తొలగి విజయం సాధించాలని భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

సోమందేపల్లి మార్చి 13 ప్రభాతవార్త



భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజలో యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు

పదవ తరగతి పరీక్షలు జరగబోతున్న తరుణంలో సర్వవిఘ్నాలు తొలగి పరీక్షలలో విజయం సాధించడానికి సరస్వతిదేవి దీవెనలు ఆశీస్సులు ఉండాలని స్థానిక విజ్ఞాన్ పాఠశాలలో సరస్వతీ పూజ భక్తిశ్రద్ధలతో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించుకున్నారు శుక్రవారం మండలంలోని స్థాని క విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో సరస్వతీ పూజ,విజ్ఞాన్ పాఠశాల కరస్పండెంట్ కృష్ణవేణి బ్దీ మల్లికార్జున 10 వ తరగతి విద్యార్థులతో పూజ చేయించారు, ఈ పరీక్షలు లో మంచి ర్యాంకు సాధించాలని, ప్రతి ఒక్కరు మంచి ప్రతిభ ను సాధించాలని, ఉన్నత స్థాయికి వెళ్ళాలి అనీ వేద పండితుడితో పూజలు చేయించి విద్యార్థులకు దీవెనలు ఇచ్చారు , విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి తీర్థ ప్రసాదాలతో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయించారు విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం కు విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## పేదలను ఆదుకొంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం

- తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు
- 74 మందికి రూ.43.37 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



లబ్దిదారులతో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న సాయం ఆదుకొంటోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 74 మంది లబ్దిదారులకు 43,37,854 రూపాయలు సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరుకాగా మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో పయ్యావుల శ్రీనివాసులు చెక్కులను పంపిణీ చేశారు. వజ్రకరూరు మండలంకు చెందిన 13 మంది, విడపనకల్లు మండలంకు చెందిన 10 మంది, బెలుగుప్ప మండలంకు చెందిన 11 మంది, ఉరవకొండ మండలంకు చెందిన 32 మంది, కూడేరు మండలానికి చెందిన 8 మంది లబ్దిదారులు చెక్కులందుకున్న వారిలో ఉన్నారు. చెక్కులందుకున్న వారు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు నాగలిపట్టకపోతే ఏ రాజ్యమూ మిగలదు

- అన్నదాత సుఖీభవ 3వ విడుత చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్ -ఏడాదిలో హంద్రీనీవాపీఏబిఆర్ కుడికాలువల అనుసంధానం చేస్తామన్న శ్రీరామ్

బత్తలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

వ్యవసాయంలో కొత్తతరాన్ని ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నదాత సుఖీభవ వంటి పథకాల్ని తీసుకొచ్చిందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్నదాత సుఖీభవ 3వ విడుత నిధుల విడుదల కార్యక్రమం బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు ఆర్డీఓ, ఎండీఓ, వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఎండీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను శ్రీరామ్ తో పాటు ఇతర నాయకులు, అధికారులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గంలో 3వ విడుత సుమారు 38వేల 900మంది రైతులకు గాను మొత్తం రూ.22.81 కోట్ల రూపాయలు జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అనేది రైతులను మెప్పించడానికో లేదా తాము ఇది ఇస్తున్నామని గర్వంగా చెప్పుకోవడానికో ఇస్తున్నది కాదన్నారు. ప్రతి రంగంలోనూ కొత్త తరాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు ఇస్తున్నట్టుగా.. వ్యవసాయానికి కూడా తమ సహకారం ఉంటుందని.. కొత్తతరంరావాలని వారికి మా సహకారం ఉంటుందని చెప్పడానికే ఈ పథకం అన్నారు. వ్యవసాయం అనేది పురాతనమైన వృత్తిఅని.. రైతు నాగలిపట్టకపోతే.. ఏరాజ్యమూ ఉండదన్నారు. వ్యవసాయనికి టెక్నాలజీ జోడిస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మరోసారి హంద్రీనీవా పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ఆ ప్రాజెక్టును సంపూర్ణంగా పూర్తి చేస్తున్నారన్నారు. పీఏబిఆర్ కుడికాలువకు ఎప్పుడు నీరు విడుదల చేసినా.. గొడవలు, రాత్రిళ్లు కాలువల వెంబడి పహారాలు కాయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఈసారి అలాంటి అవసరం లేకుండా హంద్రీనీవాపీఏబిఆర్ కుడికాలువను అనుసంధానం చేయబోతున్నట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మంత్రి సత్యకుమార్ కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే ఏడాది నుంచి పీఏబిఆర్ కుడి కాలువలో హంద్రీనీవా నీరు ప్రవహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఆర్డీవో రామసుబ్బయ్య, కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు కాకర్ల సురేంద్ర నాయుడు, నెట్టెం రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, చల్లా శ్రీనివాసులు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, జనసేన రవి, జగ్గు, హేమంత్ కుమార్ రెడ్డి,కృష్ణమూర్తి, రవి, ధర్మవరం సింగల్ విండో ప్రెసిడెంట్ రామాంజనేయులు, ఎల్ ఎస్ సుభాన్, తదితరులు పాల్గొన్నారు



చెక్కులు పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్

## ఘనంగా ఆదికవయిత్రి మొల్ల జయంతి

పెనుకొండ మార్చి 13 ప్రభాతవార్త



మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ఆదికవయిత్రి మొల్ల జయంతి పెనుకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.మంత్రి సవిత సూచనలు మేరకు పెనుకొండ పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు శుక్రవారం ఆదికవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొల్ల సేవలను స్మరించుకున్నారు.సులభమైన తెలుగు భాషలో మొల్ల రామాయణం రచించి తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కీర్తించారు. బడుగు బలహీన వర్గాల నుండి ఆనాడే ఆ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. మహిళలు కూడా సాహిత్యం మరియు జ్ఞానంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆదికవి మొల్ల జీవితం ద్వారా తెలుసుకోవచ్చని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషా అభివృద్ధికి, సాహిత్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభంజన్ స్వామి, చెంద్రాయుడు,కురబ నంజుండ,కుమ్మరి ఆంజనేయులు, ఎస్. రాము,పులుగూర శ్రీనివాసులు,బిజెపి రామకృష్ణ, బోయ సోము, మల్లికార్జున,జనసేన శ్రీదేవి, సలీం బాషా, ఇక్బాల్, అమాన్ , గంగన్న,పెనుకొండ పట్టణ టిడిపి/ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు,కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

వజ్రకరూరు మార్చి 13 ప్రభాతవార్త



మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు ప్యాపిలి నాగేంద్ర తెలిపారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదలలో భాగంగా మండల కేంద్రంలోని ఆర్ ఎస్ కే లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో శుక్రవారం మెగా చెక్క ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మధుకర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 10789 మంది రైతు కుటుంబాలు 6 కోట్ల 44 లక్షల రూపాయలు లబ్ధి పొందనున్నారని తెలిపారు. టిడిపిమండల నాయకుడు నాగేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు పరుస్తోందన్నారు. రైతుకు అవసరమైన సూక్ష్మ పోషకాలు, యాంత్రీకరణ పనిముట్లు అన్నింటిని కూడా సబ్సిడీ కింద రైతులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రధానంగా నీటిపారుదల మీద దృష్టి సారించి నదుల అనుసంధానం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. నియోజకవర్గంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులన్నింటిని నీటితో నింపడం జరిగిందన్నారు. రైతులకు మెగాడ్రిప్పును అందించి సూక్ష్మ బిందు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. పంటలకు మద్దతు ధరను కల్పిస్తూ వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకు అవసరమైన విధానాలను రూపొందిస్తూ వాటిని అమలు చేసే దిశగా కసురత్తులు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పంపాపతి స్వామి,దస్తగిరి, నజీర్, ఆంజనేయులు, వడ్డే శ్రీరాములు, చాబాల ఈశ్వరయ్య, వన్నూరు స్వామి,శ్రీనివాసులు, ఎర్రిస్వామి, ప్రశాంత్ రెడ్డి, రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

త్వరలో అమరాపురంనకు కృష్ణ జలాలు ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలు

అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దృశ్యం

రాష్ట్రంలో రైతులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు విలువనిచ్చారు. మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామానికి శుక్రవారం మడకశిర ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ లువిచ్చేసి రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకమునకు సంబంధించిన నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.. ముఖ్యంగా అన్నదాత3వ సుఖీభవ,22వ పీఎం కిసాన్ పథకం విడత డబ్బులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాలోకి జమ చేస్తున్న సందర్భంగా అమరాపురం మండల రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు ,రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి దితరులుపాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను ఈనెల 16 నుండి అమరాపురం మండలానికి తీసుకొని వచ్చి రైతులను ఆదుకుంటామన్నారు. అదేవిధంగా సోలార్ ప్రాజెక్టులు డిఫెన్స్ ఫ్యాక్టరీ త్వరలో రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల ఏర్పాటుపై ప్రభుత్వానికి విన్నవించినట్లు వారు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్ పరిశీలించారు.ప్రత్యేక అధికారి సయ్యద్ అఫీజిల్లా, ఎంపీడీవో రామారావు ,వ్యవసాయ అధికారి మంజునాథ్ లతోపాటు అమరాపురం మండల టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ , జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజ్, శివరుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్లు అగ్రహారం నవీన్, హేమావతి కృష్ణమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చెన్నప్ప, సర్పంచ్ ధనుంజయ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గౌడనకుంట విరుపాక్ష , అమరాపురం చంద్రశేఖర్ గుప్తా, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేవీఎం శివకుమార్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు హాలుకూరు నాగరాజు,మాజీ సర్పంచ్ ప్రకాష్ మాజీ చెరువు సంఘం అధ్యక్షుడు గౌడనకుంట హనుమంతరాయ , ప్రకృతి వ్యవసాయం ఐ సి ఆర్ పి లు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

## ఓటిపి వస్తే గ్యాస్ ట్రబుల్ లేనట్లే

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా గ్యాస్ కోసం కొన్ని చోట్ల సమస్యలు ఏర్పడ్డాయి. అగళి మండలంలో ఇండేన్ గ్యాస్ గోడౌన్ వద్ద గ్యాస్ అడ్వాన్స్ బుకింగ్ కోసం వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీ వారి వద్ద పుస్తకం చూసుకుని బుక్ చేసుకుని వెళ్తున్నారు. గ్యాస్ సిలండర్ల కోసం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని, ఓటిపి సమాచారం వచ్చిందంటే గ్యాస్ సమస్య లేదని వినియోగదారులకు తెలిసి పోయింది. అన్ని చోట్ల ప్రస్తుతం గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుంటున్నందు వల్ల సర్వర్ బిజీ అయి ఓటిపి కొంచెం ఆలస్యంగా వస్తుంది. ఓటిపి వచ్చిన వారందరికీ గ్యాస్ ఏజెన్సీ వారు సిలెండర్లను పంపిణీ చేస్తున్నారు. అగళి గ్యాస్ గోడౌన్ వద్ద 172 సిలెండర్లు స్టాక్ ఉండగా అందులో సాయంత్రం 6 గంటలకు 161 గ్యాస్ సిలెండర్లను పంపిణీ చేశారు. ఓటిపి ఆలస్యంగా వస్తుంది కానీ అగళి మండలంలో సిలిండర్ల సమస్య ఏర్పడలేదు. కమర్షియల్ సిలిండర్లు సైతం ఇండేన్ గ్యాస్ గోడన్‌లో ఉన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు 5 కెజిలవంతున ఉన్నాయి. అవి దాదాపు 1400 వందలు ధర నిర్ణయించారు. డొమెస్టిక్ సర్వీస్ ఉన్నవారికి అదనంగా మరో వ్యక్తి ఆ ఇంటిలో కమర్షియల్ సిలిండర్‌కు దరఖాస్తు చేసుకుని అనుమతి పొందవచ్చు. కమర్షియల్ సిలిండర్ వారు వాటికి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకుని పర్మిషన్ పొందితేనే కమర్షియల్ సిలిండర్ తీసుకోవచ్చు. మొత్తానికి గ్యాస్ సిలిండర్ల సమస్య నెలకొనలేదు. వినియోగదారులు ముందస్తుగానే బుకింగ్ చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు మించిన వాటికి సిలిండర్ తీసుకోవడానికి ప్రభుత్వం వెసులు బాటు కల్పించింది. సర్వర్ సమస్య, ఓటిపి ఆలస్యం తప్పా మరో సమస్య మండలంలో లేదు.

## తాడిమర్రి సింగిల్ విండో నూతన అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

- సింగిల్ విండో కొత్త కమిటీ కి చరవాణి లో అభినందనలు తెలిపిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- నూతన కమిటీ ని ఘనంగా సత్కరించిన ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్: హరీష్ బాబు

తాడిమర్రి మార్చి 13(ప్రభాతవార్త)



సహకార సంఘం కార్యవర్గాన్ని సన్మానిస్తున్న హరీష్ బాబు

తాడిమర్రి మండల సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సహకార సంఘం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘం అధ్యక్షునిగా వడ్డీ శ్రీనివాస్ రెడ్డి (టీడీపీ) డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ (టిడిపి) అనుగుత్తి రమణ (బిజెపి) నుండి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ సభ్యులను పూల మాలలువేసి, శాలువాలతో ఘనంగాసన్మానించారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా అధ్యక్షుడి కి మరియు డైరెక్టర్లకు మంత్రి సత్య కుమార్ యాదవ్ చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు. అదేవిధంగా రైతుల అభివృద్ధి, సహకార సంఘం బలోపేతం దిశగా నూతన కమిటీ సమర్థంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ దేవ రామ్మోహన్,ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ

**అగళి, మార్చి 13 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద కానుకను అందజేశారు. ఈ రోజు 4 గంటల ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతుల ఖాతాల్లోకి 3వ విడత అన్నదాత సుఖీభవ డబ్బులను జమా చేశారు. అగళి మండలంలో 5,747 మంది రైతులకు ఒక్కొక్కరికి 4వేలచొప్పున 2.3 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమా కానుంది. పిఎం కిసాన్ పథకం కింద 2వేల ప్రకారం 94 లక్షలు జమా కానుంది. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కింద అగళి మండలానికి 3.24 కోట్లు 3వ విడత రైతుల ఖాతాల్లోకి జమా చేశారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అమరాపురం మండలంలో ప్రారంభించారు. రైతులు ఉగాది పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో పండుగ వేళల్లో అన్నదాత సుఖీభవ కిసాన్ డబ్బును జమా చేయడం సంతోషంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీను బలోపేతం చేయడమే లక్ష్యంగా గడప గడపకూ సీపీఐ

- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త




గడప గడపకూ సీపీఐ కార్యక్రమంలో విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

పార్టీను బలోపేతం చేయడమే లక్ష్యంగా గడప గడపకూ సీపీఐ కార్యక్రమంను నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పార్వతీ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు అన్నారు. శుక్రవారం వారు ఉరవకొండ పట్టణంలో గడప గడపకూ సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీల అమలుకు ఒత్తిడి పెంచడానికిగాను ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని గడప గడపకూ సీపీఐ కార్యక్రమంలో సేకరించిన విరాళాలను ఇందుకోసం ఖర్చు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు సుల్తాన్, నాగేంద్ర, మండల కార్యదర్శి మోహన్, నాయకులు బసవరాజు, మలరాయుడు, ప్రసాద్, మహిళా సమాఖ్య నాయకులు నూర్జహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

వజ్రకరూరు మార్చి 13 ప్రభాతవార్త



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

మండలంలోని గడేహోతూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి 60 వేల రూపాయల బైం చెక్కును రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ సహకారంతో టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పెద్ద కౌకుంట్ల గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసాగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేప నాయకులు తిమ్మప్ప, ఈశ్వరయ్య, సదానంద, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టురులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన టిడిపి నాయకులు

పెనుకొండ మార్చి 13 ప్రభాతవార్త :



ఇఫ్తార్ విందులో పాల్గొన్నటిడిపి నాయకులు.

మండల పరిధిలోని గుట్టూరు లో జి.పి.ఎస్ ఫంక్షన్ హాల్ నందు తెదేపా నాయకులు మరియు గుట్టూరు మాజీ సర్పంచ్ భర్త సూర్యనారాయణ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు టిడిపి నాయకులు సూర్యనారాయణ, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,కురుబవాండ్లపల్లి సోమశేఖర్ ,సింగల్ విండో చైర్పర్సన్ పోతిరెడ్డి, ఆదిశేషు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మలు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత,పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు గోవిందు,పల్లవరాజు, జనసేన శ్రీదేవి,టిడిపి నాయకులు ఎల్లప్ప, శ్రీకాంత్,గుట్టూరు జయరాం తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులకు, మహిళలకు, భోజనాలు వడ్డించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌జెపి పాఠశాల విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షి ప్)కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందులో తౌషిఫ్, అమాన్, శ్రావణి, ఫర్హానా, శరణ్యలు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి 12వేలచొప్పున నాలుగేళ్లపాటు ప్రభుత్వం ఉపకారవేతనాలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సీనియర్ ఉపాధ్యాయులు రంగస్వామి, చంద్రశేఖర్, వేణుగోపాల్, మధుసూదన్, శాంతకుమారి అభినందించారు.

## కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని గాంధీచౌక్ వద్ద శుక్రవారం మండల కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ రామారావు, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాలు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో సంఘం వారు కూల్ ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సురేంద్ర, కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి రమేష్‌బాబు, నాయకులు కేశవనాయుడు, శ్రీకాంత్‌చౌదరి, ఎంకే చౌదరి, భరత్‌కుమార్, రవితేజ, నారాయణస్వామి, చెర్లపల్లి నారాయణ, రాధాకృష్ణ, కృష్ణమోహన్, నాగేశ్వరరావు, గిరి, నరేష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 13-03-2026 PM 10:23 Page 1



## విజ్ఞాన్ పాఠశాలలో అదనపు తరగతులు ప్రారంభించిన ఎంఈఓ

సోమందేపల్లి మార్చి 13 ప్రభాతవార్త:



విజ్ఞాన్ పాఠశాలలో రిబ్బన్ కట్ చేసి అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎంఈఓ, హెచ్ఎం

మండల కేంద్రం లోని విజ్ఞాన్ పాఠశాల లో శుక్రవారం నూతన అదనపు తరగతులు ప్రారంభించారు ఎంఈఓ ఆంజనేయులు నాయక్, శుక్రవారం విజ్ఞాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున ఆహ్వానం మేరకు మండల విద్యా శాఖా అధికారి ఆంజనేయులు నాయక్ ప్రారంభోత్సవానికి ముఖ్యులుగా హాజరయ్యారు, విద్యార్థుల సోయకర్యార్థం రెండు నూతన తరగతి గదులు,ఓ సమావేశపు గదిని నిర్మించినట్టు విజ్ఞాన్ పాఠశాల శ్రీ మల్లికార్జున తెలిపారు, పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన సరస్వతీ పూజలో పాల్గొని విద్యార్థులతో పదవ తరగతి విద్యపై పరీక్షలపై తదితర విషయాలపై అడిగి తెలుసుకుని పరీక్షలకు సిద్ధంగా ఉండాలని మంచి ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## రైతుల పొలాలకు వెళ్ళుటకు దారి చూపండి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు విన్నపం



దారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త

మండల పరిధిలో హలుకూరు గ్రామం నందు దొడగట్టమ్మ చెరువు క్రింద సుమారు50మంది రైతుల పొలాలు ఉన్నాయి. ఇందులో ఎస్సీ బీసీ పెద్దమ్మ కులాలకు వెళ్ళడానికి దారి చూపాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలకు వినతి అందజేశారు. ఇదే దారి ప్రక్కలోని 50 ఇండ్లు ఉన్నాయి. ప్రధాన రహదారి నుండి ఎడమ వైపుకు వెళ్ళుటకు రోడ్డు ప్రక్కల లోనే ఉన్న రత్నమ్మ దారి లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నది. పరంబోకు స్థలంలో వక్కతోటలు పెట్టుకుని ఉన్నారు. ఇందులో బోర్డు కూడా ఉన్నది. దొడగట్టమ్మ చెరువు ద్వారానే హంద్రీనీవా కృష్ణ జలాలు అమరాపురం చెరువుకు వెళ్లాల్సి ఉన్నందున అత్యవసర వేళలో వాహనాలు పోవడానికి కూడా దారి లేని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. ఈ సమస్యను పరిష్కరించి ఈ ప్రాంత రైతులకు దారి చూపాలని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ డీలర్లు శ్రీనివాస్, సుదింద్ర, రామన్న, డీలర్ హిమంతరాజు, రఘు మల్లేశ, పంచాయతీ కో కన్వీనర్ జయరామప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, షణ్ముఖ తదితరులు మరియు రైతులు మహిళలు కోరారు. ఈ సందర్భంగా దారిని పరిశీలించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు స్థానిక తహసిల్దార్ మరి రెవిన్యూ సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మొహమ్మద్ ప్రవక్త సున్నత్ లోనడుద్దాం : మోలానా నౌషాద్ సాబ్

సోమందేపల్లి మార్చి 13 ప్రభాతవార్త :



రంజాన్ ఏంతో పవిత్రమైనది అవగాహన కల్పిస్తున్న మత పెద్ద

ముస్లిం సోదరులు పవిత్రంగా భావించి, రంజాన్ మాసంలో కఠోర మైన ఉపవాసం చేసే మాసం పూర్తి కావస్తోంది, ఈ సందర్భంగా సోమందేపల్లి లోని బిలాల్ మజీద్‌లో రంజాన్ మాసపు రెండవ తాఖ్ రాత్ నిర్వహించారు, ఈసందర్భంగా మోలానా నౌషాద్‌సాబ్ మాట్లాడుతూ మనిషి తెలిసి తెలియక ఎన్నో తప్పులు చేస్తారని, ప్రతి ఒక్కరి తప్పులను క్షమించి మనకు మరోజన్మ ఇచ్చేది రంజాన్‌అన్నారు, ప్రతిమనిషిని అల్లాహ్ కరుణించి, మన తప్పులను క్షమించి పుణ్యం ఇస్తాడు అల్లాహ్ అన్నారు,మనకు రంజాన్ మాసం దొరకడం ఏంతో అదృష్టం అనీ, మొన్నటి వరకు మనతో ఉన్న ఏంతోమంది కాలం చేసారని, మనకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం, శాంతి అన్ని అల్లాహ్ ఇస్తాడన్నారు, ఎవరికి ఎప్పుడు అల్లాహ్ నుండి పిలుపు వస్తుందో తెలియదని, ఊపిరి ఉన్నంతవరకు మనం మంచి చేసి, నమాజ్ చదువుతూ, మనం మన తల్లి దండ్రులకు సేవా చేయాలనీ, దాన ధర్మాలు చేయాలన్నారు, అనంతరం ప్రత్యేక దువా చేసారు,ఇందులో భాగంగా ఐదు మాజిద్ ల ముస్లిం సోదరులు బిలాల్ మజీద్ లో ప్రత్యేక నమాజ్ చదివారు ఈ సందర్భంగా ముస్లిం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం మన బాధ్యత- తెదేపా నాయకులు



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

సోమందేపల్లి మార్చి 13 ప్రభాతవార్త

పశువుల సంరక్షణ పశుసంపదతో జీవనాధారం పొందుతున్న ప్రతి ఒక్కరు పశువుల ఆరోగ్యం మన బాధ్యత అని ముందుకెళ్లాలని తెదేపా నాయకులు పిలుపునిచ్చారు శుక్రవారం మండలం లోని సుద్దగుంట పల్లి గ్రామం లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ గోరంట్ల ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశు వైద్య శిబిరము ఏర్పాటు చేయించారు పశువులకు ప్రబలుతున్న వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు అందుకోసం తమను సంప్రదించాలని వ్యాధులకు ఎలాంటి మందులు వాడాలో వివరించడం జరుగుతుందని సూచించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వెంకటరమణ , గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ , మండల కన్వీనర్ నడిమి పల్లి వెంకటేష్, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు భానుకిర్తి స్వామి, సిద్దలింగప్ప, రామకృష్ణ, శరత్ చంద్రరెడ్డి ,మాగేచేరువు సర్పంచ్ శ్రీ నరసింహులు, పందిపర్తి శ్రీనివాస్ రెడ్డి, అనసూయమ్మ ,ఇర్ఫాన్, నడిమి పల్లి రామాంజి, గుడిపల్లి రంగప్ప , వైద్య వెంటర్న్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేటి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ (నేడు) జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి ఇది చక్కటి అవకాశం అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని సివిల్ తగాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, లేబర్ కోర్టు కేసులు, చెక్ బౌన్స్ తగాదాలు పరిష్కరించుకోవచ్చని జడ్జీ వివరించారు.

## ఉరవకొండలో సినిమా షూటింగ్ సందడి..!

- ప్రభుత్వ పనిదినంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో షూటింగ్- ఒకవైపు సినిమా షూటింగ్, మరోవైపు కార్ల కంపెనీ టెంట్లు, వాహనాలు- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణకూ ఇబ్బందులు



ఉరవకొండలో తహశీల్దార్ కార్యాలయం పాత భవనంవద్ద సినిమా షూటింగ్ సందడి దృశ్యం

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో శుక్రవారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. ఇటీవలే ఖాళీ చేసిన స్థానిక తహశీల్దార్ కారా ్యలయ పాత భవనంలో ఉదయం మొదలు రాత్రి వరకు ఏకధాటిగా పలు సన్నివేశాలను చిత్రీకరించగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలను చెందిన ప్రజలు షూటింగ్‌ను ఆకస్తిగా తిలకించారు. ప్రభుత్వ పనిదినంలో కోర్టు, ప్రధానమైన ప్రభుత్వ కార్యాలయాలు కల్గిన మండల కాంప్లెక్స్ ఆవరణంలో సినిమా షూటింగ్ కొనసాగింది. ఒకవైపు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల చుట్టుప్రక్కన ఎక్కడ చూసినా క్యారవ్యాన్లు, ఇతరత్రా వాహనాలు, షూటింగ్ సామాగ్రి, టెంట్లు ఏర్పాటు చేయడం, మరోవైపు సబ్ రిజి స్ట్రార్, ఉద్యానశాఖ కార్యాలయాలవద్ద రెండు రోజులుగా ఒక కార్ల కంపెనీ భారీ టెంట్లువేసి కార్లను ప్రదర్శిస్తూ బుకింగ్‌లు నిర్వహిస్తుండటంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చిన ప్రజలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి సైతం ఇబ్బందులు తప్పలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణకు కూడా ఇబ్బందులు తలెత్తడం విశేషంగా చెప్పాలి. అధికారులు ప్రభుత్వ పనిదినాల్లో కారా ్యలయాలు, ఆవరణాల్లో షూటింగులకు అనుమతులు ఇవ్వరాదని ప్రజలు కొరుతున్నారు. కాగా ఉరవకొండ పరిసర ప్రాంతాల్లో ఈనెలాఖరు వరకు పలు సన్నివేషాల చిత్రీకరణ జరుగుతుందని తెలుస్తోంది.

## మా జీవనోపాధులను దెబ్బతీస్తున్న ప్రైవేటు కార్లను నియంత్రించండి

-యుపీఎస్ సీఐ, ఆర్టీసీ డీఎంకు లైట్ మెటార్ వెహికిల్ అసోసియేషన్ వినతి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానందికు వినతిపత్రం అందిస్తున్న లైట్ మోటార్ వెహికిల్ అసోసియేషన్ సభ్యులు



ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్నకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మా జీవనోపాధులను దెబ్బతీస్తున్న ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు కార్లను నియంత్రించాలని ఉరవకొండ పట్టణానికి చెందిన షిర్డిసాయి లైట్ మోటార్ వెహికిల్ అసోసియేషన్ డ్రైవర్లు, ఓనర్లు వేడుకున్నారు. శుక్రవారం వారు స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది, ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్నకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు పలువురు మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో దాదాపు 40 సంవత్సరాలుగా లైట్ మోటార్ వెహికిల్స్‌ను పెట్టుకొని తాము జీవనం సాగిస్తున్నామని అయితే రెండు సంవత్సరాల క్రితం నుండి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కొందరు ఎర్టిగా సీఎన్‌జీ వాహనాలు పెట్టి జిల్లా కేంద్రానికి మనిషికి 100 రూపాయలు వసూళు చేస్తూ రాకపోకలు సాగిస్తుండటంతో తమకు బాడుగలులేక అవస్థలు పడుతున్నామన్నారు. ఈ ఎర్టిగా సీఎన్‌జీ కార్లతో అటు ఆర్టీసీ సంస్థ ఆదాయానికి భారీగా గండి పడుతుండటంతోపాటు లైట్ మోటార్ వెహికిళ్ల ద్వారా జీవనం సాగిస్తున్న పేద, సామాన్య మధ్యతరగతి వర్గాలకు చెందిన డ్రైవర్లు, యజమానుల దాదాపు 150 కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. తమ వాహనాలకు రోడ్డు ట్యాక్స్, ఇన్సూరెన్స్, గ్రీన్ ట్యాక్స్‌లు కట్టలేని పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారు. ఎర్టిగా సీఎన్‌జీ వైట్‌బోర్డు వాహనాలను నియంత్రించాలని ఇదివరకే అనేకమార్లు ఆందోళనలు చేయడం జరిగిందని రవాణాశాఖ, ఆర్టీసీ, పోలీసులు సమీష్టిగా చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు.

## టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకుడికి మాతృ వియోగం

-మృతదేహాన్ని సందర్శించిన టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ సీనియర్ నాయకుడు ఖాదర్‌బాషా (మెకానిక్) మాతృమూర్తి ఖతీజాబీ (65) శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఆమె గత కొంత కాలంగా మధుమేహ వ్యాధితో బాధపడుతుండగా అనంతపురంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలియగానే తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఖాదర్‌బాషా ఇంటికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట విశ్రాంత సీఐ సయ్యద్ చిన్నగౌస్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జీవితంపై విరక్తి చెంది విషం తాగి వ్యక్తి మృతి

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

మండలక ఏంద్రమైన అగళికి చెందిన దివంగత బడ్డి రంగన్న కుమారుడు పాండప్ప(54) జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. ప్రస్తుతం ఇతను నర్సాంబుదిలో ఉంటూ పూల పని కోసం పొలానికి వెళ్లాడు. అక్కడ పూల చెట్లకు చీడ పురుగులు తొలగించడానికి పెట్టిన పురుగుల మందును సేవించాడు. విషయం తెలుసుకున్న అక్కడి వారు అగళి ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించగానే కుటుంబ సభ్యులు విషం తాగిన పాండప్పను కర్ణాటక రాష్ట్రం శిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. అతని పరిస్థితి విషమంగా ఉంది.

## కోనాపురం, కొట్టాలపల్లి గ్రామాల్లో అగ్నిప్రమాదాలు

- ఆలయ కౌలు భూమిలో డ్రిప్ పైపులు, పాడుబడ్డ ఇళ్లు దగ్ధం



కొట్టాలపల్లిలో పాడుబడ్డ ఇంటికి అంటుకున్న నిప్పును ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది,కోనాపురం గ్రామంవద్ద బీడుకు పెట్టిన భూమిలో మంటలను ఆదుపుచేస్తున్న ఫైర్ సిబ్బంది

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

ఉరవకొండ మండలం కోనాపురం, విడపనకల్లు మండలం కొట్టాలపల్లి గ్రామాల్లో శుక్రవారం అగ్నిప్రమాదాలు జరిగాయి. కోనాపురం గ్రామంలో పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చెందిన దేవుని మాన్యం భూమిలో ఉన్నఫలంగా మంటలు చెలరేగగా డ్రిప్ పైపులు దగ్ధమై ఆ భూమిని సాగు చేసుకొంటున్న కౌలు రైతు రాముకు 70వేల రూపాయలు ఆస్థి నష్టం సంభవించింది. కొట్టాలపల్లి గ్రామంలోని పాడుబడ్డ ఇంటికి నిప్పంటుకొని దగ్ధమైంది. ఈ రెండు అగ్నిప్రమాదాల సమాచారం అందగానే ఉరవకొండకు చెందిన అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక వాహనం, సిబ్బంది ఆయా గ్రామాలకు చేరుకొని మంటలు వ్యాపించకుండా ఆర్పివేశారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు తాగి ఆర్పకుండా నిర్లక్ష్యంగా పారవేసిన ఫలితంగా ఈ అగ్నిప్రమాదాలు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారించారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఉద్యోగ విజయోత్సవాలు

-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ముఖ్య, విశిష్ట అతిథులు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ, ఎలైట్ ప్యాక్ కంపెనీ అధినేత ఎం.రోహిత్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.మహమ్మద్ రఫీ తదితరులు

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉద్యోగ విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎలైట్ ప్యాక్ కంపెనీ అధినేత ఎం.రోహిత్ ముఖ్య అతిథిగానూ, డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ విశిష్ట అతిథిగానూ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో వివిధ కోర్సుల్లో చదువుకొంటూ ఇటీవలి కాలంలో జరిగిన జాబ్‌మేళాలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ మాట్లాడుతూ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరుగురు రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీలో, ఆరుగురు అభి షోవాటెక్, కీమ్ లిమిటెడ్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణ అధికారి ఎ.నరసింహులు, వివిధ శాఖాధిపతులు డా॥నిత్య లావణ్య, డా॥నరసింహారెడ్డి, డా॥సులోచన మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించినవారు ఆయా పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించుకొని జాతికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు.

## జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శుద్ధ చల్లటి నీటి చలివేంద్రం

-ప్రారంభించిన గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



చలివేంద్రంను ప్రారంభిస్తున్న దృశ్యం

వేసవి ఎండలు మండిపోతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చడానికిగాను జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శుద్ధ చల్లటి నీటి చలివేంద్రం ఏర్పాటైంది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ స్థానిక జై కిసాన్ ఆగ్రో ఏజెన్సీస్‌వద్ద దివంగత లక్ష్మిదేవి జ్ఞాపకార్థం ఉచిత శుద్ధ చల్లటి నీటి చలివేంద్రం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవోలు బి.రామకృష్ణుడు, ఎం.పెన్నయ్య, లయన్స్‌క్లబ్ రీజినల్ కార్యదర్శి టి.గణేష్‌బాబు, గీతాప్రచాకర్ దివాకర్ తదితరులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి, ఇతర అతిథులు మాట్లాడుతూ బాటసారుల దాహాన్ని తీర్చడానికి ప్రతి ఏడాది వేసవిలో నీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు. జైకిసాన్ ఫౌండేషన్ రైతు కుటుంబాల సంక్షేమంతోపాటు సామాజిక సేవా కార్య క్రమాలు చేస్తూ స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ సందర్భంగా నాగమల్లి మనస్వి, అక్రాంత్ ఋషిల జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు రెడ్డిమాసి సత్యనారాయణ, సి.నాగేశ్వరరావు, జి.కె.శ్రీధర్, ఆయుర్ అధ్యక్షులు కె.సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, హెడ్ కానిస్టేబుల్ బాలు, ఫౌండేషన్ సభ్యులు రజనీకుమారి, లావణ్య, చరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మాలతో పాపాల పరిష్కారం మెకానిక్ ఫయాజ్

సోమందేపల్లి మార్చి 13 ప్రభాతవార్త



గర్భవతులకు పోషక ఆహారాన్ని అందిస్తున్న మెకానిక్ ఫయాజ్

పవిత్ర రంజాన్ మాసం లో సేవకార్యక్రమాలు దానధర్మాలు చేయడం వలన చేసిన పాపాలు తొలగి పోతాయని, మోక్షం లభిస్తుందని మత పెద్దలు చెబుతారు. అదేవిధంగా ముస్లిం సోదరుల పవిత్ర గ్రంధమైన ఖురాన్ అవత రించింది ఈ మాసంలోనేనని ముస్లిం సోదరులందరు భావిస్తారు. అలాంటి రంజాన్ మాసంలో నేను సైతం అంటూ స్థానికప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ఆరోగ్య పరీక్షలకు వచ్చిన గర్భవతు లందరికి పోషకాహార భోజనం అందించడానికి స్థానిక అంబేద్కర్ సర్కిల్ , పోస్ట్ ఆఫీస్ పక్కన, టూ వీలర్ మెకానిక్ యజమాని ఫయాజ్ బాషా ఆయన సోదరులు రహమ్మాత్, షాదీక్ ల ఈ సందర్భంగా అల్లా ఆశీష్యులు అందరికీ ఎల్లపుడు ఉండాలని, ప్రతి ఒక్కరికి మంచి జరగాలని గర్భవతులకు పోషక ఆహారాన్ని అందించడం ఎంతగానో సంతోషదాయకంగా ఉందని తెలియజేశారు అదేవిధంగా వారికీ వారి కుటుంబ సభ్యులకు అల్లా ఆయురారోగ్యాలు ప్రసాదించాలి కోరుకుంటూ ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

## నీటికాసుల జబ్బు గురించిజాగ్రత్తగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కంటి వైద్య నిపుణులు నరసింహులు

ధర్మవరంటౌన్ , మార్చి 13 ప్రభాతవార్త

నీటి కాసుల జబ్బు గురించి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్యనిపుణులు నరసింహులు తెలిపారు. పట్టణంలోని లక్ష్మీచెన్న కేశవపురంలోని లయన్స్ కంటి ఆస్పత్రిలో జిల్లా అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో గ్లకోమా (నీటికాసుల జబ్బు) గురించి శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రారంభమయ్యేసరికి నీటికాసుల జబ్బులకేసులు పెరిగిపోతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వరి పొలాల్లో పనిచేసే రైతులు, వరద నీటిలోనడిచే ప్రజలు ఎక్కువగా ఈ వ్యాదికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ జబ్బు వచ్చిన వారికి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు వంటి లక్షణలు కనిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి, ఆప్తాలిక ఆఫీసర్ ఉరుకుందప్ప, డాక్టర్లు అనురాధ, శ్రావణి,కిరణ్, శ్రీనివాసులు, సునీత పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడులు జరిగిన పట్టించుకోరా

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు

పలుమార్లు విద్యార్థులపై దాడులు

కనేకల్లు మార్చి 13 ప్రభాతవార్త



రోడ్డుకు అడ్డంగా ఉన్న పశువులు

కనేకల్లు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి బస్టాండ్ నందు బస్సుకు అడ్డంగా పడుకుని ఉన్న పశువులు పట్టించుకోని అధికారులు గత కొన్ని నెలలుగా పత్రికల్లో ప్రకటించిన పట్టించుకోని అధికారులు. ఈ పశువుల వల్ల రానుపోను ప్రజలకు ఉదయం సాయంత్రం బడి పిల్లలకు ఎంతో ఇబ్బందికరంగా మారాయి. పలు మారులు పశువులు దెబ్బలాడుకుంటూ విద్యార్థులపై దాడులు కూడా జరిగాయి. పంచాయతీ అధికారులు పశువులను అడ్డంగా పడుకున్న ప్రజలకు హాని కలుగుతున్న పట్టించుకోవడంపై ప్రజలు బహిరంగంగా అసహ్యించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ పశువులను గోశాలకు తరలించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## బాలికల ఆరోగ్య సంరక్షణ కోసమే వ్యాక్సిన్



వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

గుమ్మఘట్ట మార్చి 13 ప్రభాతవార్త

బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం సర్వైకల్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని డాక్టర్ రమేష్ సూచించారు. శుక్రవారం గుమ్మఘట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో 14 ఏళ్ల బాలికలకు ఉచిత సర్వైకల్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మహిళ ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదివేల విలువచేసే వ్యాక్సిన్ వేయడం ద్వారా భవిష్యత్తులో మహిళలకు సంక్రమించే క్యాన్సర్ నిర్మూలించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ సందేష్ షాలోం, ఆయుర్వేద వైద్యులు రాధా కుమారి, సూపర్ వైజర్ శాంతి, స్టాఫ్ నర్స్ లు ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## గుమ్మఘట్ట లో 15న ఉల్లాస్ పరీక్ష

గుమ్మఘట్ట మార్చి 13 ప్రభాతవార్త



అభ్యాసకులకు మెటీరియల్ అందజేస్తున్న ఎంపిడిఓ

గుమ్మఘట్ట మండలం యందు ఉల్లాస్ ఫైనల్ ఎగ్జామ్ తేదీ మార్చి 15వ తారీఖున అన్ని గ్రామాలలో అభ్యాసకులకు పరీక్ష నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడమైనది ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలు మెటీరియల్ మండలంలోని యానిమేటర్ల ద్వారా విద్యా సంక్షేమ సహాయకులకు అందజేయడం జరిగింది కావున అక్షరాంధ్ర యందు రిజిస్ట్రేషన్ అయిన అభ్యాస కలందరూ 15వ తారీఖున నిర్వహించు పరీక్షకు అందరూ హాజరు కావలసిందిగా తెలియపరచడమైనది ఈ పరీక్ష ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు నిర్వహించబడునని ఎంపీడీవో జయరాములు తెలిపారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

అగళి, మార్చి 13 ప్రభాతవార్త



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ కృష్ణ మూర్తి రాజు, ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధూడి పరీక్ష కేంద్రంలో 194 మంది, కెజిబివి అగళి పరీక్ష కేంద్రంలో 146 మంది విద్యార్థులు, మొత్తం మండలంలో 340 మంది పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎంఈఓలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా చదివి, మంచి మార్కులు సాధించాలని, మంచి ఫలితాలు రావాలని ఎంఈఓలు అభిప్రాయ పడ్డారు.

## కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని కురుసాంగనపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ (56) శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా కుక్క అడ్డు రావడంతో రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. చికిత్స కోసం రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి, అటు నుంచి మరో ఆసుపత్రికి తరలించారు. అయినా వ్యక్తి మృత్యువాత పడ్డాడు. చంద్రశేఖర్ ద్విచక్ర వాహనంలో కురుసాంగనపల్లి, రొళ్ల మీదుగా కొడగార్ల గుట్టవద్దకు ద్విచక్ర వాహనంలో పోతుండగా కుక్క అడ్డు రావడంతో పడి మృతి చెందాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబానికి ఏదైనా సహాయం అందించాలని కోరుకుంటున్నారు.

మృతి చెందిన వ్యక్తి దృశ్యం →



